అప్పుడే గంట మ్రోగింది. క్లాసు ఏ వెళ్ళిన లెక్చరర్లు అందరూ తిరిగి వస్తున్నారు.

అది ఇంగ్లీషు డిపార్టుమెంటు. కాలేజీకి అల్లా అదే పెద్దది.

అంతా కలిసి పదహారు మంది ఉన్నారు.

‘‘వస్తుంది ఇక గీత.’’

‘‘ఒక గంటసేపు కాలక్షేపం.’’

‘‘ఆవిడ నోరు కట్టుపడదా!’’

‘‘వసపిట్టలా అలా వాగుతూనే ఉంటుంది. నోరు నెప్పి కూడా లేదు.’’

కుమారి గీత స్టాఫ్ రూమ్‌లో ఉంటా అది పెద్ద గందరగోళంగ ఉంటుంది. ఆమె వస్తుంది అంటేనే అందరికీ భయం.

ఆమె అక్కడ ఉంటే ఎవరూ ఏ సీరియస్ పద్యాన్నో చేసుకోవడం సున్న. ఏదైనా చదువుకోవడం కష్టమే. ఆమె చేసే గొడవలో మునిగిపోవలసిందే.

కొందరికి ఇంట దగ్గర కాళీ ఉండదు. క్లాసు ప్రెపరేషను అక్కడే చేసుకోవాలి. అక్కడ ప్రిపరేషను చేసి క్లాసుకి వెళ్ళి కుర్రాళ్ళను ఏమి ఉద్ధరిస్తారన్నది వేరే మాట. ఎంత మంది ఉద్ధరిస్తున్నారన్నది ఎవరూ అడిగ కూడని మాట.

అప్పటికే గీత గుమ్మంలో ఉంది. ఎవరితోటో పెద్దగా మాట్లాడుతూ, నవ్వుతూ వస్తోంది. రావడం, వెంకటేశం ప్రక్కన కూర్చోవడం ఒక్కసారి జరిగాయి.


ఆమె కుర్చీ అలిడి ప్రక్కనే వేసుకుంది. ఎందుకంటే ఇతడు ఆమెను మాట్లాడేలా చేస్తాడు. అతడూ మాట్లాడుతాడు.

గీత సినిమా కబుర్లు మొదలు పెట్టింది. కొన్ని రోజుల క్రిందటే విడుదలైన అందని లోకం మీద ప్రసంగం మొదలుపెట్టింది. ఆ హీరో మీద, హీరోయిన్ మీద కామెంట్సు బ్రహ్మాండంగా చేస్తోంది. దీనితో ఇంచుమించు అందరూ ఆ కబుర్లలో పడిపోయారు. సినిమా కథ అంటేనే చాలు అందరికీ ఈ రోజుల్లో చదువుకున్నవాడు, చదువులేని వాడు అందరూ వెండితెర మీద మోజు ఉన్న వాళ్ళే.

ఒక గంటసేపు విధి విరామంలేకుండా గీత కబుర్లు సాగించింది. మళ్ళీ గంట మ్రోగింది. ఆమె క్లాసుకు వెళ్ళాలి. లేచింది.

ఆమె రూమ్ బయట అడుగుపెట్టే సరికి మళ్ళీ కొంత ప్రశాంతత అక్కడకు చేరింది. ‘అబ్బ అని నిట్టూర్చే వాళ్ళు’ ఒక గంట దాక తుఫాను ప్రమాదంలేదు అనే వాళ్ళు బయట పడ్డారు.

అక్కడే ప్రిపరేషను చేసుకునే రామమోహన్ ఒకటి రెండుసార్లు



డి. వి. ఎస్. ఆర్. మూర్తి

ఆమెను మందలించడానికి ప్రయత్నం చేశాడు. కబుర్లు ఆపమని కూడా ముఖం మీద చెప్పాడు.

కాని ఆమె అతడిని లెక్కచేయలేదు. అక్కడ మాట్లాడుకోవటకే పని కూడ చెప్పింది. ఇంకా గట్టిగా [illegible] మొదలు పెట్టింది. పాపం దానితో అతడు నోరు మూసేశాడు.

కొందరు పెద్దలు ఆమె విచిత్ర ధోరణి గురించి ఆలోచించారు. అదేదో మానసికమయిన జబ్బు అయి ఉండాలి. అంత అతి ధోరణి లేకపోతే ఉండడానికి వీల్లేదు.

ఫ్రాయిడు, యుంగ్, ఏడ్లరు అని ఏవేవో కొందరు చెప్పారు. దానికి కారణం వెతికి పట్టుకున్నారు. ఆమె అందరిలా ఉండాలంటే మందు ఒక్కటే ఉంది.

ఆ మందు వాళ్ళ చేతుల్లో లేదు. కాని ఆ మందు వేయించడం ఎలాగ అని గట్టిగ ఆలోచించారు. ఎవరి శక్తి కొలది వాళ్ళు ప్రయత్నం చేయుడానికి కంకణం కట్టుకున్నారు.

కుమారి గీత ముదిరిన బీరకాయ. ముప్ఫై ఏళ్ళు పైన ఉంటాయి. సన్నగ, పొడువుగ ఉంటుంది.

కాని కొంచెం ఛాయ తక్కువ అనే చెప్పాలి. చూడడానికి పెద్ద అందంగ ఉండక పోయినా కురూపి కాదు. ముఖంలో కళ ఉంది. సహజమైన వంపు సొంపుల కంటే తెచ్చి పెట్టుకున్న అందమే ఎక్కువ. ట్రిమ్ముగ, టిప్ టాప్‌గ ఉంటుంది.

గీత తండ్రి కృష్ణారావు. రాజమండ్రీలో పెద్ద బట్టల వ్యాపారం—కావలసినంత గడించాడు. పలుకుబడి సంపాదించాడు.

ఆమెకు చదువుకోవలసిన అవసరం, ఉద్యోగం చెయ్యవలసిన అవసరం లేదు. కాని ఆమెకు చిన్నప్పటి నుంచి చదువంటే ప్రాణం.

చదువులేకపోతే ఆడపిల్లలకు మంచి సంబంధాలు దొరకడం లేదు. అందుకే కృష్ణారావు గీతను చదువుకోమన్నాడు.

ఆమె వద్దన్నా బి. ఎ. క్లాసులోకి వచ్చిన తరవాత పెళ్ళి సంబంధాలు చూడడం మొదలు పెట్టాడు. మంచి సంబంధాలే తీసుకొచ్చాడు.

గీత 'ఊ' అంటే పెళ్ళి ఎప్పుడో అయిపోయి ఉండేది. బి. ఎ. పూర్తి అయ్యాక తరవాత పెళ్ళి చేసుకోవడానికి ఆమె అంగీకరించింది. అతడూ ఒప్పుకున్నాడు.

బి. ఎ. లో మంచి మార్కులతో పాసు అయింది. ఆ సమయంలో కృష్ణారావు విశ్వ ప్రయత్నం చేశాడు కాని సంబంధం కుదర్చలేకపోయాడు.

పెళ్ళి ఎటూ కాలేదు కనుక చదువుకుంటానని పట్టుపట్టింది గీత. ఎప్పుడు పెళ్ళి కుదిరితే అప్పుడు చదువుకు స్వస్తి చెపుతా నంటూ ఎం. ఎ. ఇంగ్లీషు లిటరేచరులో చేరింది.

ఎం. ఎ. చదువుతూ ఉండగా కూడ కృష్ణారావు సంబంధం కుదర్చలేక పోయాడు. గీత ఎం. ఎ. ఫస్టుక్లాసులో పాసైంది. ఇక చెప్పుకోవలసింది లేక పోయింది.

ఇంతచదువూ చదివి ఊరికే కూర్చోవడం గీతకు నచ్చలేదు. ఉద్యోగం చేస్తా నని పట్టు పట్టింది. ప్రయత్నాలు మొదలు పెట్టింది.

రోజులు మారుతున్నాయి. ఆచారాలు మారుతున్నాయి. మనుషులు మారుతున్నారు. కృష్ణారావూ మారాడు. వసీమిరా ఉద్యోగం వద్దన్న అతడు గీతను ఉద్యోగంలో ప్రవేశ పెట్టాడు.

ఆమె ఎక్కువ ప్రయత్నం చేయవలసిన అవసరం రాలేదు. అప్లికేషను పెట్టడం తోనే అక్కడే కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం ఇచ్చారు. ఉద్యోగంలో చేరి అప్పుడే పది సంవత్సరాలు కావస్తోంది.

కృష్ణారావు ఎన్ని ప్రయత్నాలు చేసినా గీతకు సంబంధం కుదరలేదు. అతడికి నిరాశ వచ్చింది. అతడు ఎంతకావాలంటే అంత కట్నం ఇచ్చే సమర్థత ఉంది. గీత మాస్తే సంసార పక్షానికి లోటులేదు.

అన్నిటికి మించిన చదువు, చదువుకు తగిన ఉద్యోగం ఉన్నాయి. అయినా ఆమెకు పెళ్ళికొడుకు దొరకలేదు. ఈ

# మదరాసులో సాంగ్ అండ్ డ్రామా ప్రదర్శనలు



ఒక ఉద్యమాన్ని కాని, ఒక సంస్థనుకాని శిక్షణాత్మకంగా నడపడానికి నిజాయితీ అవసరం. అది కార్యకర్తలు ఉన్న నాడు ఆ సంస్థ వెలిగించిన జ్యోతి వెలుగులను విస్తరిస్తూనే ఉంటుంది. ఆ వెలుగు పాలెర్లకి ప్రతిరూపం మద్రాసు లోని 'కళావాహిని.'

“కళావాహిని” వారి కృషి ఒక్క సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితం కాలేదు. స్కూలు నడపడం, గ్రంథాలయం నడపడం, యువ వాహినిని రూపొందించడం, తెలుగు వారి కో మందిరాన్ని నిర్మించడానికి ప్రముఖుల నందరిని ఒక త్రాటి మీదకు తెచ్చిన ఘనత ప్రథమంగా కళావాహిని వారికే దక్కింది.

ఇటువంటి ఈ సంస్థ వారు ఇటీవల మద్రాసులో సాంగ్ అండ్ డ్రామా వారిచేత చక్కని సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వరుసగా మూడు రోజుల పాటు గేయ నాటక విభాగం వారి ప్రదర్శనలు జరిగినవి.

ఇటీవల వీరు ఏర్పాటుచేసిన సాంగ్ అండ్ డ్రామా వారి సంగీత నాటకాల ప్రదర్శన కళా వాహిని అధ్యక్షులు శ్రీ వి. కృష్ణమూర్తి స్వాగతంతో ప్రారంభం అయింది.

సాంగ్ అండ్ డ్రామా బృందం పక్షాన వారి లక్ష్యాలను శ్రీ పి. ఎస్. రామారావు వివరించారు.

కార్యక్రమాలకు సినీ నిర్మాత శ్రీ ఎం. ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రథమంలో మిల్లు కార్మికుల జీవితాలను చక్కగా చిత్రీకరించిన నాటిక “చౌరస్తాలో”, గురజాడ వారి పూర్ణమ్మ ఆధారంగా రచించిన 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' బుర్ర కథ చెప్పారు. ఇవి గాక వివిధ రాష్ట్రాల నాట్య ప్రదర్శనలూ జరిగాయి.

మెంబర్ ఇన్ ఛార్జి శ్రీ పి. మోహన్ రావు వందన సమర్పణ చేశారు.

మరునాడు “ధర్మశాల” నాటిక ప్రదర్శించారు. ఈ నాటికలో ముఖ్యాంశం జాతీయ సమైక్యత. అనంతరం మూడవ రోజు హాస్య రస ప్రధానమైన నాటిక “చుట్టు ముట్టండి” ప్రదర్శించారు.

అనంతరం శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి మూడు రోజుల కార్యక్రమాలను సమీక్షించారు.

డిపార్టుమెంటు పెద్దలు సంతోషించారు. వాళ్ళు అనుకున్నది నెరవేరింది. గీతా, వెంకటేశం ఇక భార్య భర్తలుగానే డిపార్టుమెంటులో వేలు పెడతారు.

ఆమె లేని వారం రోజులూ డిపార్టుమెంటు విన్నాకు సిరెత్తి పట్టింది. అందరూ హాయిగ ఉన్నారు. రామమోహన్‌కు పీడ విరగడైపోయినట్లుంది.

వారం రోజుల తరవాత గీత వచ్చింది. ఆమెను చూడటంతోనే అందరి ఆనందం ఒక్కసారి మాయమయింది. ఒకళ్ళ మొహాల లోకి ఒకళ్ళు చూచుకున్నారు. ఆ చూపుల లోనే ఉంది అర్థమంతా.

అందరూ శుభవార్త చెబుతుందని ఎదురుచూచారు కాని చెప్పలేదు.

ఇక వెంకటేశం రావాలి. అప్పుడే అసలు విషయం తెలియొచ్చన్నారు.

కాని అందరికీ ఆశ్చర్యం కలిగింది. గీతలో ఎవరూ ఊహించని మార్పు వచ్చింది. ఏమిటి కారణం? ఎవరికీ బోధపడలేదు.

ఆ రోజు నుండి గీత పాత గీత కాదు. కొత్త గీత. ఈ గీత వాగుడుకాయ కాదు. ఏదో మార్పు ఆమెలో కనబడుతూంది.

ఆ మార్పు డిపార్టుమెంటు మెంబర్లకు బాధగానే ఉంది. చూస్తూండగానే అంత మార్పా.

కాని అందరికి లోపల సంతోషమే. వాళ్ళకు కావలసిన శాంతి అనుకోకుండా అక్కడకు వచ్చింది. ఆ శాంతిలో డిపార్టుమెంటుకంతా శోభ వచ్చింది.

వాళ్ళ ఆనందాన్ని అందరూ సెలిబ్రేటు చేస్తున్నారు. టీ టైములో రోజుకి ఒక్కొక్కరు పార్టీ చేస్తున్నారు. అందరూ ఆ పార్టీలు గీత కొరకే చేస్తున్నారు.

ఆమెను కొత్త పెళ్ళికూతురులాగా చూస్తున్నారు. ఆదరిస్తున్నారు. ఎందుకు చేస్తున్నారని ఆమె అడగలేదు. కారణం వాళ్ళు చెప్పలేదు.


ఈ విధంగా వారం రోజులు గడిచాయి. ఒక రోజు గీత వాళ్ళందరికీ చిన్న సర్ప్రయిజు కలిగించింది.

'రేపు సాయంకాలం మీ రందరూ మా ఇంటికి రావాలి' అని గీత డిపార్టుమెంటులో అందరిని కోరింది.

'ఏమిటి విశేషం' అన్నాడు రామమోహన్.

'రోజూ మీరు నాకు పార్టీ ఇస్తున్నారు. రోజూ నేనే మీ దగ్గర ఈ పార్టీలు తీసుకోవడం లేదు'' అంది గీత.

"అయితే రేపు మాకు పార్టీ."



ఆరాధన — చిత్రం — సి. కోటేశ్వరి (మద్రాసు)

"ఎందుకో చెబుతారా గీతగారూ?" ప్రశ్నించాడు రమణ.

"రేపు సాయంత్రం మీకే తెలుస్తుంది. ఎందుకంత కంగారు."

"చెబితే ఆనందిద్దామని."

"సందర్భం ఏదో తెలుసుకొని వస్తే మంచిది. ప్రిపరేషన్‌తో వస్తాం."

"అందుకే ఇప్పుడు చెప్పడం లేదు. అందరూ తప్పక రండి" అంటూ ఒక్కొక్కరి దగ్గరకీ వెళ్ళి వస్తానని ప్రామిస్ తీసుకొంది.

ఇంగ్లీషు డిపార్టుమెంటు మెంబర్లందరూ ఒకచోట కలిశారు. గీత ఇంటికి వెళ్ళారు. వాళ్ళందరినీ స్వయంగా లోపలికి తీసుకెళ్ళి కూర్చోపెట్టింది.

అప్పటికే పార్టీ అంతా అరేంజి చేయబడి ఉంది. ఐటెమ్స్ చాలా ఉన్నాయి. అవన్నీ చూచి వాళ్ళకు నోళ్ళు ఊరడం మొదలుపెట్టాయి.

"ఇంకా ఆలస్యం ఏమిటి?" అన్నాడు రమణ.

"ఇన్ని ముందు పెట్టి కూర్చోమంటే కష్టం."

"ఇంత పార్టీ ఎందుకు చేస్తోందో నాకు తెలియడం లేదు."

అందరూ ఎవరికి తోచినది వాళ్ళు మాట్లాడుతున్నారు. కామెంట్సు చేస్తున్నారు.

అంతలోనే గీత గుమ్మంలో కనిపించింది. అందరూ కబుర్లు మాని అటు చూశారు. ఆమె ప్రక్కనే ఎవరో ఉన్నారు. వెనకాల కొందరు ఉన్నారు. కలిసి గీత వచ్చింది.

వాళ్ళు ప్రత్యేకంగా టేబులు ముందు ఉన్న రెండు కుర్చీల దగ్గరకు వచ్చారు. అందరూ లేచి నుంచున్నారు.

"మీట్ మై హజ్బెండ ప్రకాష్" అంటూ అతడిని ఒక్కొక్కరికీ పరిచయం చేసింది. ప్రకాష్ అందరితోనూ కరచాలనం చేశాడు.

గీత, ప్రకాష్ వెళ్ళి వాళ్ళ స్థానాలలో కూర్చున్నారు. పార్టీ జరుగుతూన్నంతసేపూ అందరి దృష్టి ప్రకాష్ పైనే ఉంది.

ప్రకాష్ నవ్వితే హాలు మారుమ్రోగుతోంది. గట్టిగ మాట్లాడుతున్నాడు. ఇంకొకళ్ళు ఆ పార్టీలో మాట్లాడవలసిన అవసరం అవకాశం కనుపించడం లేదు.

"గీతే అనుకుంటే అంతకంటే ఎక్కువ మాట్లాడుతున్నాడు ప్రకాష్" అన్నాడు మూర్తి.

"అందుకేనా గీత మాట్లాడడం తక్కువైంది."

పార్టీ ఆనందంతో ముగిసింది.

* * *

ఒక నెల గీత సెలవు పెట్టింది. హనీమూన్‌కు వెళ్ళింది. నార్త్ ఇండియా అంతా తిరిగింది.

తిరిగి వచ్చిన గీత డ్యూటీలో చేరింది. చేరిన ఆ గీతలో నెలలోనే ఎంతో మార్పు వచ్చింది.

ఆమెలో ఉన్న ఎండుతనం పోయింది. కొంచెం బుగ్గలు వచ్చాయి. వళ్ళు కూడ చేసింది.

ఆమెలో ఏదో కొత్తదనం, నిండుతనం కన్పిస్తున్నాయి. క్రొత్త వెలుగు ప్రవేశించి నట్లుంది. కొత్త ఉత్సాహంతో పాటు క్రొత్త జీవితంలో కాలు పెట్టినట్లుంది.

"గీతగారూ ఏకంగా నెల సెలవు పెట్టారు" అన్నాడు రమణ.

"అవును."

"హనీమూన్‌కు వెళ్ళారా?" ప్రశ్నించాడు రామమోహన్.

"అంతే."

"విశేషాలేమిటి?"

"గొప్పవి ఏమీ లేవు" అంది గీత.

"ఏ ఏ ఊళ్ళు చూశారు?"

"నార్త్ ఇండియా"

ఎంత కవ్వించినా గీతను వాళ్ళు ప్రసంగంలోకి దించలేకపోయారు. ఏ ప్రశ్నకైనా సమాధానం ఒకటి రెండు మాటలతో ముగిస్తోంది.

ఇదివరకు మాట్లాడించని వాళ్ళది తప్పు. చెవులు తడకలు కట్టేట్లుగా విసిగించేది. డిపార్టుమెంటులో అందరూ విసిగిపోయారు.

ఇప్పుడు వాళ్ళకు ఆమెతో మాట్లాడాలని ఉంటే ఆమె మాట్లాడడం లేదు. జీవితంలో ఇలాగే ఉంటుందా!

గీత క్లాసుకి వెళ్ళింది. డిపార్టుమెంటులో అందరికీ కొంత వింతగాఉన్నా, రామమోహన్‌కు ఆశ్చర్యం కలుగలేదు.

ఆమెకు కావలసిన మందు పడింది— అదే ఆమెలో మార్పుకు కారణం.

"గీత చూస్తుండగా మారిపోయిందే!" అన్నాడు రమణ.

"కారణం?"

"ఆమె జబ్బు మామూలు జబ్బు కాదు. అది మానసిక రోగం. అదే సైకలాజికల్.

"ఫ్రాయిడ్ రిప్రెషను అన్నాడే అదే" అన్నాడు రామమోహన్.

"అంటే నాకు అర్థం కాలేదు."

"ఏదో కోరికను అణచిపెడితే అది ఇంకో రూపంలో బయటకు వస్తుంది."

"అయితే ఏకోరికనుఅణచిపెట్టింది.?"

"కన్నెగా చాల కాలం ఉండిపోయింది. పెళ్ళి చేసుకోవాలని దాంపత్య జీవితం అనుభవించాలన్న కోరిక పెరిగింది. అది ఆమెకు తీరలేదు.

ఆ కోరికే ఆమె అతి వాగుడు రోగంగ మారింది?"

"ముమ్మాటికి అంతే."

"లేకపోతే ఈ రోజు మనం మాట్లాడించినా పొడి మాటలతో సమాధానం చెబుతోంది. కారణం?"

"పెళ్ళి. ఆ కోరిక తీరింది."

"ఆ ఆరాటం చెందే మనస్సులో నిశ్శబ్దం ప్రవేశించింది."

"ఆ నిశ్శబ్దం వెనుక ఇంత గొడవ ఉందా!" అన్నాడు రమణ.

గంట మ్రోగింది. గీత డిపార్టుమెంటుతో అడుగు పెడుతోంది. అక్కడ అంతా నిశ్శబ్దమే.